సాక్షి
అన్నమయ్య జిల్లా

శనివారం । 30 । సెప్టెంబర్ । 2023



కబళించిన మృత్యువు

ఆటోను జీపు ఢీకొనడంతో ఇద్దరిని మృత్యువు కబళించింది. ఆరుగురికి గాయాలయ్యాయి. రాజంపేట నుంచి పెనగలూరుకు వస్తుండగా ప్రమాదం జరిగింది. -8లో..



సద్బుద్ధితో.. సంకల్ప్‌సిద్ధి

కడప గడ్డ వేదికగా ఐఐటీ, నీట్‌లలో ర్యాంకుల పంట పండిస్తున్నాడు. తన 'సంకల్ప్'బలంతో విద్యార్థులను లక్ష్యం వైపు నడిపిస్తున్న ఓ విజేత స్ఫూర్తిగాథే నేటి 'సాక్షి' ప్రత్యేక కథనం. -8లో..

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.98	రూ.120
రెండోరకం	రూ.56	రూ.94



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 429 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	335	335
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 74.860 కిలోలు

న్యూస్‌రీల్

దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి: రాయచోటి కలెక్టరేట్ కార్యాలయంలో తాత్కాలిక ప్రాతిపదికన నీతిఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పోస్ట్ భర్తీకి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గిరీషా పీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు ఖాళీలు ఉన్నాయని ఏదేని పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు పనితో కూడిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ప్రజెంటేషన్ స్కిల్ సోషల్ మీడియా తదితరాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. స్టైఫెండ్ కింద నెలకు రూ.55 వేలు చెల్లిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 30వ చివరి తేదీలోగా ఈ దరఖాస్తులను పంపించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు రాయ చోటి సీపీఓ ఫోన్ 9701200433కు లేదా desoannamayya@gmail.comకు సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

1న 'స్వచ్ఛత కోసం శ్రమదానం'

రాయచోటి: 'స్వచ్ఛ భారత్ అభియాన్' వార్షికోత్సవం సందర్భంగా జాతిపిత గాంధీజీ జాతిపితకు స్వచ్ఛాంజలిగా పాదయాత్ర నిర్వహించనున్నట్లు కలెక్టర్ గిరీషా పీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, చారిత్రాత్మక కట్టడాలు తదితర ప్రభుత్వ భవన సముదాయాలు, నివాస ప్రాంతాలను ఎక్కువగా గుర్తింపు పొందిన బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. 'స్వచ్ఛత కోసం శ్రమదానం' కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రత్యామ్నాయ సాగుకు అనుకూలం

రాయచోటి:వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలంగా మారాయి. ఖరీఫ్ సీజన్‌లో అదునుకు వర్షాలు కురవకపోవడంతో సాధారణ సాగులో 30 శాతంకు మించి పంటలు సాగు కాలేదు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల దృష్టి సారించాలని సూచించింది. ఆ మేరకు ఉలవలు ఇతర విత్తనాలను సబ్సిడీ మీద అందజేసింది.ప్రస్తుత వర్షాలకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. గురువారం రాత్రి కూడా జిల్లాలో ఓ మోస్తరు నుంచి రెండు మూడు పదున్ల మేర వర్షం కురిసింది.

సొరంగ మార్గం.. స్వర్గతుల్యం

- అద్భుతంగా రూపుదిద్దుకున్న ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వేలైన్
- దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద టన్నెల్ లైన్‌గా గుర్తింపు
- న్యూ ఆస్ట్రేలియన్ మెథడ్‌తో నిర్మాణం
- కోస్తాకారిడార్, రాయలసీమకు అనుసంధానం
- విజయవాడ, విశాఖపట్నం తదితర నగరాలకు సులువైన మార్గం

సాక్షి ప్రతినిధి కడప: రాయలసీమ-కోస్తా జిల్లాలకు రైల్వే కనెక్టివిటీ పెరిగేందుకు అరుదైన రైల్వే మార్గం..ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వేలైన్. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద టన్నెల్ ఏర్పాటు చేసి దీనిని నిర్మించారు. న్యూ ఆస్ట్రేలియన్ టన్నెల్ మెథడ్‌తో సాంకేతిక పనులు పూర్తి చేశారు. వెలుగొండ అడవుల్లో 7.560 కిలోమీటర్ల పొడవైన టన్నెల్‌ను ఈ మార్గం కోసం ఏర్పాటు చేశారు. దీంతో ఓబులవారిపల్లె-కృష్ణపట్నం మార్గంలో గూడ్స్ రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి. అద్భుతమైన ఈ లైన్‌లో ప్రయాణికుల కోసం రైళ్లు నడిపితే విజయవాడ, విశాఖపట్నం తదితర కోస్తా జిల్లాలకు కనెక్టివిటీ బాగా పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రకృతి అందాల నడుమ కాశ్మీర్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ మార్గం గుండా ప్రయాణం మరుపురాని అనుభూతినిస్తుంది.

ఎగుమతుల కోసం..

ఈ రైలు మార్గాన్ని ఎస్ఆర్ఎస్‌పీ నెల్లూరు జిల్లా కృష్ణపట్నం ఓడరేవు నుంచి పలు రకాలైన ఖనిజాలను ఎగుమతి చేసేందుకు ఏర్పాటు చేశారు. ఏపీఎండీసీ పరిధిలో మంగంపేట నుంచి బెరైటీస్, బళ్లారి నుంచి ఐరన్ ఓర్ కూడా ఇదే మార్గంలో వెళుతోంది. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో నూతనంగా ఈ మార్గంలో 35 కిలోమీటర్లు, నెల్లూరుజిల్లాలో 58 కిలోమీటర్ల మేర నిర్మించారు. ఈ నడుమ ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో మంగంపేట, నేతివారిపల్లె, చెర్లోపల్లె రైల్వేస్టేషన్లుండగా..నెల్లూరు జిల్లాలో ఎనిమిది స్టేషన్ల ద్వారా గూడ్స్ రైళ్లు కృష్ణపట్నం చేరుకుంటున్నాయి.

రూ.470 కోట్లతో టన్నెల్..

ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వే లైన్ ఏర్పాటుకు 7.56 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటు చేశారు. న్యూ ఆస్ట్రేలియన్ టన్నెల్ మెథడ్‌తో సాంకేతికపనులు చేపట్టారు. స్కాట్‌లాండ్ మిషనరీతో నిర్మించారు. పెనుశిల అభయారణ్యం కొండల్లో ఈ నిర్మాణం జరిగింది. 2006లో అప్పటి రైల్వేశాఖ మంత్రి నితీశ్‌కుమార్ రైల్వేలైన్‌కు పచ్చ జెండా ఊపారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి చొరవ కారణంగా సకాలంలో భూసేకరణ, పర్యావరణ అనుమతులు లభించాయి. రూ.1646 కోట్లతో ఈమార్గం రూపుదిద్దుకుంది. రెండు గుహల మధ్య పచ్చని లోగిళ్లలో రైల్వే లైన్ వెళుతుంది. చుట్టూ కొండలు, పెనుశిల అభయారణ్యం మధ్యన టన్నెల్‌లో రైల్వే ప్రయాణం అత్యంత ఆహ్లాదకరంగా ఉంటుంది. ఈ రైల్వే మార్గాన్ని ఉపరాష్ట్రపతి హోదాలో 2019 సెప్టెంబర్, 1వ తేదీన ఎం.వెంకయ్యనాయుడు జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి కృష్ణపట్నం పోర్టుకు గూడ్స్ రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి.



ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వే మార్గం (ఇన్‌సెట్) సొరంగ మార్గం

కనెక్టివిటీకి సులువు

కడప-విజయవాడ మధ్య రైల్వే రాకపోకలు చాలా అరుదుగా ఉన్నాయి. కడప నుంచి తిరుమల ఎక్స్‌ప్రెస్(కడప-విశాఖపట్నం).. యర్రగుంట్ల, ప్రొద్దుటూరుల నుంచి ధర్మవరం-విజయవాడ రైళ్ల ద్వారా ప్రయాణం చేయాల్సి ఉంది. లేకపోతే తిరుపతి, రేణిగుంటల నుంచి వెళ్లాల్సి ఉంటుంది. అయితే నేరుగా కడప నుంచి విజయవాడకు ప్రత్యేకించి రైళ్లు లేవు. ఉమ్మడి వైఎస్సార్ జిల్లా నుంచి నిత్యం వేలాది మంది విజయవాడకు వెళ్తున్నారు. ప్రత్యేకించి అక్కడి ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఇక్కడి విద్యార్థులు దాదాపు 20వేల మంది వరకు విద్యను అభ్యసిస్తున్నారు. పేరెంట్స్ రాకపోకలు సాగించేందుకు ఈ మార్గం ఉపయోగపడనుంది. కడప, రాజంపేట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ వెళ్లేందుకు ఈ మార్గం సులభతరంగా ఉంటుందని రైల్వే నిపుణులు వివరిస్తున్నారు.

ఎంతో ఉపయోగకరం



ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వే మార్గం గుండా రైళ్ల రాకపోకలు నిర్వహిస్తే ఉమ్మడి వైఎస్సార్ జిల్లాకు ఎంతో ఉపయోగకరం. రైల్వే బోర్డు దృష్టికి విషయాన్ని తీసుకెళ్తాం.

- తల్లం భరత్‌కుమార్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్

పంట ఉత్పత్తులు రవాణా చేసుకోవచ్చు



ఈ రైలు మార్గం గుండా రాకపోకలు నిర్వహిస్తే ప్రయాణికులకు వెసులుబాటు లభిస్తుంది. నిత్యం వేలాది మంది విజయవాడకు ప్రయాణాలు సాగిస్తున్నారు. పంట ఉత్పత్తులు ఎగుమతి చేసుకోవడానికి ఉపయోగకరమే.

- శంకర్‌రెడ్డి, నాగవరం, చిట్వేలి

అన్ని వర్గాలకు సంక్షేమ ఒరవడి



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, మునిసిపల్ చైర్మన్ తదితరులు

- వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం ద్వారా జిల్లాకు రూ.7.99 కోట్లు విడుదల
- కలెక్టర్ గిరీషా పీఎస్

రాయచోటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలందేలా పారదర్శకంగా అమలు చేస్తున్నారని కలెక్టర్ గిరీషా పీఎస్ అన్నారు. జిల్లాలో వరుసగా ఐదో ఏడాది 'వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం'ద్వారా 7999 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7.99 కోట్లు విడుదల అయిందని జరిగిందని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన బహిరంగసభ నుంచి వర్చువల్ విధానంలో 'వైఎస్ఆర్ వాహన మిత్ర' ఐదవ ఏడాది లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, రాయచోటి మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, రాయచోటి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, ఇంచార్జ్ ఆర్టీఓ పి.దినేషచంద్ర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎవరూ చేయని విధంగా ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ప్రత్యేక గౌరవం కల్పించిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థికసహాయ లబ్ధిని వాహనాల ఫిట్‌నెస్, బీమా కోసం లేదా చిన్న చిన్న మరమ్మతులకు వినియోగించుకోవాలన్నారు. మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న గొప్ప సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. జిల్లా రవాణా శాఖ అధికారి పి.దినేష్‌చంద్ర మాట్లాడుతూ డ్రైవర్లందరూ రూల్స్‌ను పాటించాలన్నారు. రాయచోటి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయభాస్కర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ తదితరులు రూ.7.99 కోట్ల విలువైన మెగాచెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- 9 మసీదులకు రూ.37లక్షలు నిధులు మంజూరు
- రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

వాల్మీకిపురం: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలసి పునుగుపల్లి, కొత్త ఇందిరమ్మ కాలనీ, కోనేటివీధి, సీఎ మహాల్, నాయక్‌వీధి, హసన్‌ఖాన్‌వీధి, ఐఏవై కాలనీ, నమాజ్‌కట్టవీధి, బండమకాన్‌వీధి తదితర ప్రాంతాల్లోని మసీదులను సందర్శించి, ప్రార్థనలు చేశారు. ఎంపీ నిధులతో పట్టణంలోని 9 మసీదులకు రూ.37 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ వాయల్పాడు మండలం తల్లి లాంటిదని, సదుం మండలంతో సమానంగా వాయల్పాడును అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం మంజూరు చేసిన నిధులతో మసీదులను అభివృద్ధి చేయాలన్నారు. రాజంపేట పరిధిలో ఎక్కడైనా మసీదుల అభివృద్ధికి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్‌వలి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ కరీముల్లా, పరిశీలకులు సహదేవ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్‌బాషా, హుమ యూన్, జడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగుమ్మ కులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ మిథున్ రెడ్డి



For more details
CPR Constructions Pvt. Ltd.
+91 94920 13322/66/88
CPR COSMOS, Ward No. 19, Postal Colony, Besides Ankura Hospital, Renigunta Road, Tirupati
www.cprconstructions.com
AP RERA NO. P10110013755
Location QR Code
WEB QR CODE
TIRUPATI : Koramenugunta Postal Colony, Near Ankura Hospital, Tirupati - 517501.
HYDERABAD : Plot No. 5, CPR Brindavanam Apartments, Brindavan Colony, Opp. to Nectar Gardens, Madhapur, Hyderabad - 500 081.

సద్బుద్ధితో.. సంకల్ప్‌సిద్ధి

పదిలో ప్రత్యేకత చాటాలంటే పుట్టిన ఊరు వదలాలి. ఇంటర్‌లో విన్నర్ కావాలంటే ఇంటి నుంచి దూరంగా పోవాలి. ఇక.. ఐఐటీ సీటు రావాలంటే అయినవారిని వీడాల్సిందే. నీట్‌లో ర్యాంకు రావాలంటే నిలుచున్నచోటును మరిచిపోవాల్సిందే. ఇదీ నిన్నా మొన్నటివరకు రాయలసీమ విద్యార్థుల పరిస్థితి. అవును.. ప్రతిభ ఉన్నా సానబెట్టేవారు దొరకని దుస్థితి. పట్టుదల ఉన్నా పెద్దపట్టణాలకు వెళ్లలేని ఆర్థికస్థితి. ఇలాంటి తరుణంలో ఓ యువకుడు తన సద్బుద్ధితో వీరికి సరికొత్త మార్గాన్ని చూపాడు. రాళ్లసీమ నుంచి రత్నాల్లాంటి విద్యార్థులను వెలికితీస్తున్నాడు. కడప గడ్డ వేదికగా ఐఐటీ, నీట్‌లలో ర్యాంకుల పంట పండిస్తున్నాడు. తన 'సంకల్ప్'బలంతో కార్పొరేట్ శక్తులకు సవాల్ విసురుతున్నాడు. విద్యార్థుల సామర్థ్యానికి తన శక్తి జోడించి లక్ష్యం వైపు నడిపిస్తున్న ఓ విజేత స్ఫూర్తిగాథే నేటి 'సాక్షి' ప్రత్యేక కథనం.

- ఐఐటీ, నీట్‌లలో ర్యాంకుల పంట
- కరువు సీమలో విద్యాసౌరభం
- క్రమశిక్షణతో ఉత్తమ బోధన



సంకల్ప్‌లో తరగతులకు హాజరైన బాలికలు, విజయసూచిక చూపుతున్న వంశీకృష్ణ(ఇన్‌సెట్‌లో)

సాక్షి, కడప డెస్క్: 'విజయం కోసం ఆరాటపడితే సరిపోదు.. జీవితంలో ఎదగాలని ఆశపడితే చాలదు.. మనసా వాచా కర్మణా ఆచరించాలి.. అలా చేయకుంటే ఎంత ఉన్నతాశయమైనా భూమిలో నాటని విత్తనంతో సమానమే.. అది మొలకెత్తదు.. ఆ ఆశయమూ ఫలించదు..' అంటూ విద్యార్థులకు స్ఫూర్తిమంత్రం నూరిపోస్తుంటాడు వంశీకృష్ణ. వెనుకబడిన సీమ విద్యార్థుల భవితకు దీపధారై నడుస్తున్న ఆయన పుష్కరం క్రితం కడపకు వచ్చాడు.

లాభాపేక్ష లేకుండా...

2011లో వైఎస్సార్ జిల్లా కేంద్రంలో నాగార్జున మోడల్ స్కూల్ కేంద్రంగా 'సంకల్ప్' స్థాపించాడు. అప్పటి నుంచి ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నారు. అటుతర్వాత ఏపీహెచ్‌బీ కాలనీలో దశాబ్దం కిందట 'సంకల్ప్' పేరిట ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేశాడు వంశీకృష్ణ. అయినా 'నాగార్జున'తో అనుబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. డబ్బు సంపాదన లక్ష్యంగా కాకుండా సేవాదృక్పథంతో ఇస్తున్న ఆయన శిక్షణతో ఎంతోమంది ఉజ్వల భవిష్యత్ పొందారు.

పకడ్బందీగా ప్రవేశపరీక్ష

'సంకల్ప్'లో ప్రవేశాల కోసం బేసిక్ మ్యాథమేటిక్స్ విధానం ద్వారా పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో తరగతి ముగించి ఐదో తరగతిలో చేరబోయే విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులు. పదో తరగతి వరకు శిక్షణ కొనసాగుతుంది. ఏటేటా నిర్వహించే ప్రవేశ పరీక్షలకు సీమ జిల్లాల నుంచి విద్యార్థులు వెల్లువలా వస్తారు. ఇక్కడ చేరితే ఐఐటీలో కచ్చితంగా సీటు వస్తుందనే నమ్మడమే ఇందుకు కారణం. పరీక్షల్లో అర్హత సాధించిన వంద మందికే ఇక్కడ అవకాశం కల్పిస్తారు.

ఆలోచనే ఆయుధం

సంకల్ప్‌లో మొత్తం సిలబస్‌ను వేగంగా బోధించరు. విద్యార్థి ఆలోచనా విధానం, స్వతహాగా చొరవను గుర్తిస్తారు. ఉపాధ్యాయులపై ఆధారపడకుండా సొంతంగా సబ్జెక్ట్ అర్థం చేసుకుని చదివేలా తర్ఫీదు ఇస్తారు. నిత్యం ఏదో ఒక టాపిక్ చెబుతారు. అది నేర్చుకున్న విద్యార్థి సొంతంగా దానిపై ఒక్క నిమిషం మాట్లాడాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రత్యేక తరహా శిక్షణతో వారు రాటుదేలుతారు.

ప్రశ్నించడం నేర్పుతూ..

సంస్థలో ప్రతి విషయంలో ఎందుకు? ఏమిటి? ఎలా? అంటూ ప్రశ్నించడం అలవరుస్తున్నారు. మూస పద్ధతిలో బోధన కాకుండా విద్యార్థికి న్యూమరికల్ ప్రాబ్లం ఇచ్చి ఎన్ని పద్ధతుల్లో సాల్వ్ చేస్తారంటూ అడుగుతారు. చాలామంది మూడు పద్ధతుల్లో సాల్వ్ చేస్తారు. కొందరు అంతకంటే ఎక్కువ పద్ధతుల్లో పరిష్కరిస్తారు. ఈ క్రమంలోనే ఓ విద్యార్థి తొమ్మిది పద్ధతుల్లో సాల్వ్ చేయడం విశేషం. చిన్నారుల ఆలోచనలను సరైన దారిలో పెడితే ఇలాంటి అద్భుతాలు సాధ్యమంటాడు వంశీ.

మామయ్య సలహాతో..

వంశీకృష్ణ మేనమామ రాజకీయ, సామాజిక అంశాల విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్. సంకల్ప్ స్థాపించాలనే తన ఆలోచనను ఆయనకు వివరించారు. వెనుకబడిన ప్రాంతాలకు ఉప యోగపడేలా సంస్థ ఉండాలని, రాయలసీమ అందుకు అనుగుణంగా ఉంటుందని నాగేశ్వర్ సలహా ఇచ్చారు. దీంతో రాయలసీమ నడిబొడ్డునున్న కడపలో సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



మామయ్య నాగేశ్వర్‌తో వంశీ కుటుంబ సభ్యులు

సెల్ఫ్ లెర్నింగ్ అత్యావశ్యకం



ఐఐటీల్లో ఇంజినీరింగ్ చేసే విద్యార్థులకు సెల్ఫ్ లెర్నింగ్ చాలా అవసరం. వారిని అందుకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నాం. మాస్టర్ టాస్క్ ఇచ్చి అదే పద్ధతుల్లో ప్రశ్నలు క్రియేట్ చేయమని చెబుతాం. ఇష్టంలో కష్టపడే వాతావరణం ఉండేలా చూస్తాం.

– వంశీ, సంకల్ప్ సంస్థ

సీమవాసుల అదృష్టం



కడపలో ఇన్‌స్టిట్యూట్ పెట్టడం జిల్లావారికే కాదు సీమవాసులకు సైతం అదృష్టంగా మారింది. విద్యార్థులు బరువుగా కాకుండా, బాధ్యతగా చదువుకోవడాన్ని నేర్పిస్తున్నారు. దీంతో మావాడు కేవీపీవై, మ్యాథ్స్ ఒలింపియాడ్, తదితర పరీక్షల్లో సైతం రాణించాడు. ఐఐటీలో 280 ర్యాంకుతో ఖరగ్ పూర్‌లో సీటు సాధించాడు. అమెజాన్‌లో సీనియర్స్ విభాగంలో ఇంటర్న్‌షిప్ సాధించాడు.

– చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు

క్రమశిక్షణ నేర్పుతున్నారు



నా కుమారుడు శ్రీనందన్‌రెడ్డి, కుమార్తె హర్షిత సంకల్ప్‌లో చదివారు. బేసిక్స్‌తో పాటు పోటీప్రపంచానికి తగ్గట్టు తీర్చిదిద్దారు. ప్రాబ్లం సాల్వింగ్‌తో పాటు క్రమశిక్షణ నేర్పారు. దీంతో ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ సులభమైంది. శ్రీనందన్ 2019 ఆల్ ఇండియా నీట్‌లో 42వ ర్యాంకు సాధించారు. హర్షిత కూడా మంచి ర్యాంకు సాధించింది.

– ఎ.ప్రసూన, ప్రొఫెసర్, హోమియో మెడికల్ కళాశాల

ఉత్తర తెలంగాణ నుంచి..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓదేడుకు చెందిన సత్యనారాయణ, పద్మ దంపతుల కుమారుడు చకిలం వంశీకృష్ణ. ఓదేడు, మంథని, వరంగల్‌లో ఈయన బాల్యం గడిచింది. అక్కడే ప్రాథమికస్థాయి నుంచి డిగ్రీ వరకు చదువు పూర్తి చేశాడు. ఫిజిక్స్‌లో పీజీ చేసిన ఆయన ఐఐటీ, జేఈఈ లెక్చరర్‌గా కోటా(రాజస్థాన్), ఢిల్లీ తదితర ప్రాంతాల్లో పని చేశాడు. ఐఐటీ రామయ్య, సూపర్ థర్టీ ఆనంద్ కుమార్‌ల నుంచి స్ఫూర్తి పొందాడు. వెనుకబడిన ప్రాంతాలకు ఏదైనా చేయాలనే ఆలోచన అక్కడే మొదలైంది. కెమిస్ట్రీ లెక్చరర్ చకిలం రేణుకతో వివాహమైన అనంతరం 'సంకల్ప్' స్థాపనకు బీజం పడింది.

ర్యాంకులకు సూచిక

భావిభారతానికి సేవ చేయాలనే లక్ష్యంతో తన శిష్యులను డాక్టర్లు, ఇంజినీర్లుగా.. సమాజానికి ఉపయోగపడే ఉన్నతాశయాలు కలిగినవారిగా తయారు చేస్తున్నాడు వంశీ. ప్రతీ పురుషుడి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందనే నానుడిని నిజం చేస్తున్నారు ఆయన భార్య రేణుక. కెమిస్ట్రీ బోధకురాలైన ఆమె 'సంకల్ప్'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే 'సంకల్ప్' ఘనత తమతో పాటు సహోపాధ్యాయులది కూడా అంటున్నాడు వంశీకృష్ణ. అందరి సమష్టికృషితోనే ఘనమైన ఫలితాలు సాధిస్తున్నామంటున్నాడు. ఆయన వద్ద చదివిన చాలామంది విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కంపెనీల్లో రూ. లక్షల్లో గడిస్తున్నారు. ఎంతోమంది ఇంజినీర్లు, డాక్టర్లుగానే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లుగా కూడా స్థిరపడ్డారు. ఈ ఏడాది ప్రణతిరెడ్డి అనే విద్యార్థిని నీట్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 45వ ర్యాంకు సాధించడం 'సంకల్ప్' సాధనకు గీటురాయిగా నిలిచింది. పదుల సంఖ్యలో ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించడం గర్వకారణమైంది. తమ సంస్థలో ఏటా పది మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడమేగాక కార్పొరేట్ కళాశాలలో చదివిస్తున్నాడు వంశీకృష్ణ. భవిష్యత్తులో అనాథ పిల్లలకు శిక్షణను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమంటున్నారాయన.

క్లుప్తంగా

దుబ్బిగానిపల్లిలో ఘర్షణ

మదనపల్లె : కుటుంబ సమస్యలతో రేగిన వివాదం ఘర్షణకు దారి తీసింది. బాధితుల వివరాల మేరకు... దుబ్బిగానిపల్లె పంచాయతీ రాయునిచెరువు వడ్డిపల్లెకు చెందిన ఈశ్వరయ్య, సరస్వతి దంపతుల కుమార్తె అశ్వనిని కర్ణాటక రాష్ట్రం చేలూరు మండలం వడ్డెవాండ్లపల్లెకు చెందిన మధుకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి కుమార్తె ఉంది. దంపతుల మధ్య మనస్పర్థలు ఏర్పడటంతో అశ్వని పుట్టింటికి వచ్చింది. అనంతరం మధు రాయనిచెరువువడ్డిపల్లెకు వచ్చి భార్యను కాపురానికి పంపమని అడిగాడు. ఈ క్రమంలో అత్త, మామ, అల్లుడు మధ్య వాగ్వాదం పెరిగి ఘర్షణకు దారి తీసింది. అత్త మామలు సరస్వతి(45), ఈశ్వరయ్య(50)లపై అల్లుడు దాడి చేయగా, అత్త, మామలు మధు(36)పై దాడి చేశారు. ముగ్గురికి గాయాలవడంతో వారిని మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. ఇరువురి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

మహిళతో అసభ్య ప్రవర్తన

– ఒకరికి జైలు శిక్ష

రాయచోటి టౌన్ : మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించినందుకు చిన్నమండెం మండలం చిన్న నర్సుపల్లెకు చెందిన అయ్యప్ప అలియాస్ మణికంఠ చిన్నయ్యకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు అదనపు 5వ న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి తీర్పు చెప్పారు. పోలీసుల వివరాల మేరకు.. చిన్ననర్సుపల్లెలో ఓ మహిళను అదే గ్రామానికి చెందిన అయ్యప్ప అలియాస్ మణికంఠ చిన్నయ్య మానసికంగా వేధించాడంటూ 2017లో పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

బురదలో పడి మేస్త్రీ మృతి

మదనపల్లె : ప్రమాదవశాత్తూ బురదలో పడి భవన నిర్మాణ మేస్త్రీ మృతి చెందిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో జరిగింది. స్థానిక చంద్రా కాలనీకి చెందిన రెడ్డెప్ప(40) భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం సమీపంలోని ఓ హోటల్ వద్ద ఎత్తులో ఉన్న బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాడు. అక్కడ బురదలో కూరుకుపోయి ఊపిరాడక మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్‌ఐ హేమాద్రి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంటి యజమాని మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష

రాయచోటి టౌన్ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ రాయచోటి ఏజె ఎఫ్‌సీయం మెజిస్ట్రేట్ డాక్టర్ బీఎంటీకె.శారద తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. రాయచోటి కొత్తపల్లెకు చెందిన మొఘల్ రెడ్డి బాషా, పూలతోట హరిజనవాడకు చెందిన షేక్ షమీర్, రాజుల కాలనీకి చెందిన భూపతి నాగేంద్ర, సంబేపల్లె మండలం గున్నికుంట్లకు చెందిన వేపచెట్టు ఖాదర్‌వలి, రాయచోటి కొత్తపల్లెకు చెందిన ఖాదర్‌వలిలకు ఒక్కొక్కరికీ మూడు రోజులు జైలు శిక్ష, రూ.10,500 జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

సంబేపల్లి : మండలంలోని చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై మద్యం తాగి వాహనం నడిపినందుకు ఒకరికి జైలు శిక్ష విధిస్తూ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇస్రాత్ ఫాతిమా తీర్పు ఇచ్చినట్లు ఎస్‌ఐ షరీఫ్ తెలిపారు. మూడు రోజుల జైలుశిక్షతోపాటు రూ. 500లు జరిమానా విధించినట్లు తెలిపారు.

నాటు తుపాకులు స్వాధీనం

పీలేరు రూరల్ : అటవీ జంతువుల వేటకు ఉపయోగించే నాటు తుపాకులను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు.. పీలేరు మండలం రేగళ్లు పంచాయతీ బోయపల్లె పడమర వైపు పెద్దకొండ చెట్ల మధ్యలో ఇద్దరు వ్యక్తులు నాటు తుపాకులు కలిగి ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది. సీఐ మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ నరసింహుడు సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేశారు. అడవి జంతువులను వేటాడుతున్న బోయపల్లెకు చెందిన ఎల్.బాలకృష్ణ (33), డి.గంగాధర్ (32)లను అరెస్ట్ చేసి వారి వద్ద రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

వ్యక్తిపై హత్యాయత్నం



మృతి చెందిన వెంకటరమణ

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి ఆర్‌ఎస్ రోడ్డుకు చెందిన వెంకటరమణ(43)పై గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి పథకం ప్రకారం దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు.. చింతపర్తికి చెందిన కై వారం రామయ్య కుమారుడు వెంకటరమణపై గురువారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించిన దుండగులు అర్ధరాత్రి సమయంలో బాధితుడిని తన ఇంటి గేటువద్ద పడేసి వెళ్లిపోయారు. ఈ సమయంలో వెంకటరమణ కుటుంబీకులు ఇంటి వద్ద లేరు. శుక్రవారం ఉదయం గమనించిన స్థానికులు వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడి కుటుంబ సభ్యులు ఎస్సై నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమికుడి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న హేమంత్

మదనపల్లె : ప్రేయసి మరణాన్ని జీర్ణించుకోలేక మనస్థాపం చెందిన ఓ ప్రేమికుడు బ్లేడ్‌తో గొంతు కోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. ఇటీవల కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు పరిధిలోని సునకల్లు వద్ద అటవీ ప్రాంతంలో హర్షిత అనే యువతి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. పీలేరుకు చెందిన హర్షిత, ఈమె బంధువు కలికిరి మండలం గుట్టపాలెం పంచాయతీ వాడవాండ్లపల్లెకు చెందిన హేమంత్ (25) ప్రేమించుకున్నారు. వీరి మధ్య విభేదాలు రావడంతో హర్షిత ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, కర్ణాటక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రియురాలి మరణాన్ని జీర్ణించుకోలేని హేమంత్ శుక్రవారం హర్షిత మరణించిన సునకల్లు అటవీ ప్రాంతానికి చేరుకుని సెల్‌ఫోన్ లైవ్ వీడియోలో గొంతు కోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం అందుకున్న స్నేహితులు సంఘటనా స్థలానికి చేరుకుని హేమంత్‌ను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో బాధితుడు కోలుకుంటున్నాడు. ఘటనపై రాయల్పాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కబళించిన మృత్యువు



మృతి చెందిన పల్లాల రామయ్య, తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి, పల్లాల వెంకటమ్మ, రసూలమ్మ, వెంకటసుబ్బయ్య

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి, ఆరుగురికి గాయాలు

పెనగలూరు : సాయం సంధ్యవేళ ఆటోను జీపు ఢీకొనడంతో ఇద్దరిని మృత్యువు కబళించింది. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ సుబ్బారెడ్డి, స్థానికుల వివరాల మేరకు...రాజంపేట నుంచి ఆటోలో (ఏపీ07టీఎఫ్6911) ప్రయాణికులను ఎక్కించుకుని పెనగలూరుకు వస్తున్నారు. అదే సమయంలో రాజంపేట నుంచి జీపు (ఏపీ04ఏడబ్ల్యు1688) రాజంపేట వైపు వస్తోంది. జీపు డ్రైవర్ మితిమీరిన వేగంతో వచ్చి నియంత్రించుకోలేక ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఆటోలో కూర్చున్న పి.రామయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. పల్లాల వెంగమ్మ, రసూలమ్మ, ఎస్‌ఆర్.పురానికి చెందిన పెనగలూరు విజయ్‌కుమార్, కొమ్మూరు వెంకటసుబ్బయ్య, పందికాళ్ల రమణయ్య(ఇండ్లూరు), ఆటో డ్రైవర్ సింగారెడ్డిపల్లికి చెందిన భువనబోయిన గిరీష్ కుమార్‌లకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం రాజంపేట ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో మరో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రామయ్య తన కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదంలో మృతిచెందారు. మిగిలిన వారంతా మార్గమధ్యంలో విధులు ముగించుకుని స్వగ్రామాలకు ఆటోలో వస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జీపు డ్రైవర్ పరారైనట్లు ఎస్‌ఐ తెలిపారు. సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ 22 సెంట్లు 5.50 లక్షలకే 4 సం॥గల ఎర్రచందనం మొక్కలతో ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో పూర్తి డెవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. కేశవరెడ్డి ✆ 92465 79899 [B-1206658]

COMMERCIAL SALE

■ Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

TO-LET

■ డబల్ బెడ్ రూమ్ ఇల్లు, కడప భాగ్యనగర్ కాలనీలో – విద్యా మందిర్, సాయికృష్ణ స్కూల్స్‌కు దగ్గరలో కలదు. Ph: 9701638262 [HA-5753]

SERVICE

పాస్ పోర్ట్ పోయినది

■ పాస్‌పోర్ట్ నెంబరు– V9394282, బుర్రి రాధక్రిష్ణ S/o బుర్రి పెద్ద గోపయ్య గుండం రాజుపల్లె గ్రామం, బద్వేలు మండలం, YSR కడప జిల్లా,A.P. 22-09-2023వ తేది గుండం రాజుపల్లె నుండి ఉప్పోరు పల్లెకు ఆటోలో వెళ్తుతుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. దొరికిన వారు తెలుపగలరు. సెల్:7815923235. [C- 1187562]

WANTED

■ T.G.P. PRIDE OFFICE నందు పని చేయుటకు Male & Female కావలెను. అడ్రస్సు యర్రముక్కపల్లె, కడప. 9949790325, 9885523043. [C-1187958]

■ Amazonలో పనిచేయుటకు ఆఫీస్ & డెలివరీ బాయ్స్ కావలెను. కడప, రాయచోటి లోకల్ వారికి ప్రాధాన్యత. జీతం:12,000-15,000+ ఇన్సూరెన్స్,PENNA DELIVERY SERVICES. సంప్ర : 8247855816,8309585872,9640003789. [C-776980]

■ GKS Plywood షోరూం నందు పని చేయుటకు వర్కర్స్ కావలెను. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ప్రొద్దుటూరు, సెల్: 9989434587. [C-777064]

■ తేజటైల్స్ & శానిటరి వేర్ నూతన షోరూం (2వబ్రాంచ్) కడప నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. వెంటనే సంప్ర॥ 8074374696, 6305003091. [C-1187561]

■ సెక్యూరిటీగార్డ్స్ జీ:10,000 కడపలో, ఆఫీస్ బాయ్, ప్యాకింగ్ హెల్పర్ మదనపల్లిలో,ASO, SO రూం, భోజనం ఫ్రీ, జీ: 14,000 కోడూరులో PF & ESI కలదు. 9989139239, 8904040900. [T-1200060]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9160900024 [HA-657]

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 7207833091. [T-764080]

■ పార్ట్ / ఫుల్ టైం : ఎలాంటి ఫీజులేదు. మీరు ఉన్న చోట నుండి వర్క్ చేస్తూ నెలకు అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. 10th ఆపైన చదివిన వారు. ఫోన్ : 93923 98640 [V-797415]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

నెట్‌బాల్ జట్టుకు ఎంపిక



నెట్‌బాల్ అండర్-17 బాల, బాలికల జట్లతో నిర్వాహకులు

మదనపల్లె సిటీ : చిత్తూరు జిల్లా అండర్–17 నెట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు శుక్రవారం మండలంలోని సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంపికైన బాల, బాలికల వివరాలను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వసంత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రుషికేశ, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజు, సుధాకర్, మైనుద్దీన్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అండర్–17 బాలికల జట్టు : కె.ఉదయశ్రీ, హారతి, మౌనిక, సింధు, లావణ్య, సుస్మిత, పూజిత, హేమ, కోమతి, ఉమ, రంగిని, నయనశ్రీ, స్టాండ్‌బైగా హాషీఫా అంజుమ్, స్వాతి, శాలిని,

అండర్–17 బాలుర జట్టు : ఎస్.వి.శేషాద్రి, దినేష్‌కుమార్, సంతోష్‌రెడ్డి, రామ్, సాయి కుమార్, వరుణ్, విజయకుమార్, రెడ్డప్పనాయక్ ,హమీద్‌హుస్సేన్, హరీష్‌కుమార్, సతీష్, మనోజ్‌కుమార్, స్టాండ్‌బైగా గౌతమ్, అభిరామ్, ఆదిల్

జిల్లా ఆస్పత్రిలో పురిటిబిడ్డ మృతి

– డాక్టర్ల నిర్లక్ష్యంతోనేనంటూ కుటుంబ సభ్యుల ఆందోళన



మృతిచెందిన పురిటి బిడ్డ

మదనపల్లె : మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం రాత్రి కాన్పు జరిగిన వెంటనే పురిటి బిడ్డ మృతిచెందింది. బాధితుల వివరాల మేరకు.. మదనపల్లె మండలం మాలేపాడు పంచాయతీ దేవళంపల్లెకు చెందిన జానకమ్మ పురిటి నొప్పులతో బాధపడుతూ జిల్లా ఆస్పత్రికి వచ్చారు. రాత్రి నొప్పులు తీవ్రం కాగా, కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేసి కాన్పు చేయాలని వైద్య బృందాన్ని కోరారు. నార్మల్ డెలివరీ అవుతుందంటూ డాక్టర్లు, సిబ్బంది రాత్రి వరకు వేచిచూసి రాత్రి 10.30 గంటలకు కాన్పుచేయగా ఆడబిడ్డను ప్రసవించింది. బిడ్డ కొద్దిసేపటికే మృతి చెందింది. డాక్టర్లు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ మృతిచెందిందని భావించిన కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కాన్పు సమయంలో ఒత్తిడికి గురిచేయడంతో బిడ్డ మృతి చెందిందని జానకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డ మృతికి కారకులైన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆర్‌ఎంఓ ప్రసాదరాజును కలిసి ఫిర్యాదు చేయగా, విచారణచేసి బాధ్యులైన నర్సింగ్ సిబ్బంది, డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నిరసన విరమించి వెళ్లిపోయారు.

ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి

- ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే పోలింగ్ స్టేషన్ల చేర్పులు మార్పులు
- కలెక్టర్ గిరీషా పీఎస్

రాయచోటి : జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్‌ను పక్కాగా పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో కలెక్టర్ గిరీషా పీఎస్ జిల్లాలో ఎస్ఎస్ఆర్–2024 ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మృతి, బదిలీ, మళ్లీ మళ్లీ వచ్చే ఓట్లను పరిశీలించి స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందిస్తున్నామన్నారు. నాయకులందరూ సహకారాలు అందించాలన్నారు. గతంలో డిలీట్ అయిన ఓట్లను పోలింగ్ స్టేషన్ వారిగా పునఃపరిశీలన చేస్తామని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో నాలుగు, పీలేరు నియోజకవర్గంలో రెండు పోలింగ్ స్టేషన్లు మార్చాలని కలెక్టర్‌కు తెలిపారు. నిబంధనలు మేరకు చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. డీఆర్ఓ సత్యనారాయణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష క్యాంపులు

రాయచోటిటౌన్ : జగనన్న సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పీఎస్ గిరీష అధికారులకు సూచించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమాన్నిశుక్రవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి కొండయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వైద్య పరీక్షలకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా పరీక్షలు ప్రభుత్వ వైద్యులే నిర్వహించాలని సూచించారు.